# బిఆర్ఎస్ పార్టీ 70 సీట్లకి పైగా గెలుపు ఖాయం

- సింగల్ లార్జెస్ట్ పార్టీగా మళ్ళీ అధికారంలో వస్తుంది
- కేసీఆర్ హ్యాట్రిక్ సీఎం అవుతారు.
- పెయిడ్ ఎగ్జిట్ పోల్స్‌తో కాంగ్రెస్ శాడిస్టిక్ ఆనందం పొందుతోంది
- రేవంత్ కాంగ్రెస్ లేకితనానికి పరాకాష్టగా మారింది
- బిఆర్ఎస్ సీనియర్ నేత డాక్టర్ దాసోజు శ్రావణ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ లేకి తనాన్ని ప్రదర్శిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మీద బట్టకాల్చి మీదే వేసే చిల్లర రాజకీయాలు చేస్తున్నారని సీనియర్ బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రావణ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని పెయిడ్ అగ్జిట్ పోల్స్ చేసి, ప్రజలుని అయోమయానికి గురి చేస్తూ పైశాచిక అనందం పొందుతున్నప్పటికీ మా అంచనాలు, సర్వేలు మాకు వున్నాయి. బిఆర్ఎస్ పార్టీ 70 సీట్లకి పైగా గెలుపొంది సింగల్ లార్జెస్ట్ పార్టీగా మళ్ళీ అధికారంలో వస్తుంది. ఈ రెండు దఫాలుగా కేసీఆర్ నేతృాఎత్వంలో జరిగిన అభివృాఎద్ధి ఉద్యమ ప్రస్థానం మూడోసారి తప్పకుండా కొనసాగుతుందన్నారు.అవుట్ అఫ్ టర్మ్ లో కాంట్రాక్టర్లకు కమీషన్ల కోసం ఆరువేల కోట్ల రూపాయిలు బిల్లులు ఇప్పించారని కాంగ్రెస్ పార్టీ ఈసీ కి లేఖ రాయడం వారి చిల్లర లేకితనానికి పరాకాష్ట. ఇది దుర్మార్గమైన తప్పుడు చిల్లర ప్రచారం. రేవంత్ రెడ్డి అంటే దద్దమ్మ. ప్రజాస్వామ్య పద్దతులు, ప్రోటోకాల్ తెలిసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి లాంటి నాయకులు ఇలాంటి చిల్లర లేఖపై ఎలా సంతకం పెట్టారు? ఇది ముమ్మాటికీ బ్యూరోక్రసిని, ఈసీని అవమానించడమేనన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సోషల్ మీడియాలో చేస్తున్న లేకి ప్రచారాన్ని తెలంగాణ సమాజం గమనించాలని, కర్నాటక గెద్దలు, ఏపీ నుంచి పచ్చపార్టీ గెద్దలు, ఢిల్లీగెద్దలు తెలంగాణని కమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు. భావన నియంత్రణకు గురి చేసి తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మనందరం జాగ్రత్తగా ఉందాం. రేవు బిఆర్ఎస్ పార్టీ గెలవనుంది. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాబోతున్నారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని అన్నారు. పోలింగ్ పూర్తయి ఇంకా నలపై ఎనిమిది గంటల కాలేదు. ప్రజల తీర్పు ఈవీఎం లో నిక్షప్తమైవుంది. తీర్పు రేవు బయటపడుతుంది. కానీ ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ లేకి తనాన్ని ప్రదర్శిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి మీద బట్టకాల్చి మీదే వేసే చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ఫలితాలు రాకుండానే పోర్టు పోలియోలా పంచాయితీలు పెట్టుకొని లేకితనాన్ని చూపిస్తున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ ఎన్ని పెయిడ్ అగ్జిట్ పోల్స్ చేసిన ప్రజలుని అయోమయానికి గురి చేస్తూ పైశాచిక అనందం పొందుతున్నప్పటికీ మా అంచనాలు, సర్వేలు మాకు వున్నాయి. బిఆర్ఎస్ పార్టీ 70 సీట్లకి పైగా గెలుపొంది సింగల్ లార్జాస్ట్ పార్టీగా మళ్ళీ అధికారంలో వస్తుంది. ఎట్టి పరిస్థితిలో కేసీఆర్ గారు మూడోసారి ముఖ్యమంత్రి అవుతారు. ఈ రెండు దఫాలుగ్వా వారి నేతృాఎత్వంలో జరిగిన అభివృాఎద్ధి ఉద్యమం ప్రస్థానం మూడోసారి తప్పకుండా కొనసాగుతుందన్నారు. కేసిఆర్ కు తెలంగాణ ప్రజలకు పేగు బంధం. 14 ఏళ్ళు తెలంగాణ కోసం అహర్నిశలు కష్టపడ్డారు. పోరాడి తెలంగాణ సాధించిన నాయకుడు తెచ్చిన తెలంగాణని దేశంలో ఎక్కడాలెన్ని గొప్ప అభివృాఎద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు నడిపారు. రెండు దఫాలు అధికారం చేపట్టినప్పటికీ విభజన చట్టాన్ని అమలు చేసి కుదురుకోవడానికే రెండేళ్ళు సమయం పట్టింది. తర్వాత రెండేళ్ళు కరోనాలో పోయింది. తర్వాత రెండు సార్లు ఎలక్షన్ కోడ్ అమలుకు ఆరు నెలలు పోయింది. టెక్నికల్ గా చూసుకుంటే గవర్నమెంట్ పిరియడ్ ఐదున్నర ఏళ్ళు. ఇంత తక్కువ సమయంలోనే కేసీఆర్ గారు చేసినంత గొప్ప అభివృాఎద్ధి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేదు. అలాంటి అద్భుతమైన ముఖ్యమంత్రిని చైతన్యం కలిగిన తెలంగాణ ప్రజలు తప్పకుండా మూడోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారు. పెద్దపెద్ద కాంగ్రెస్ నాయకుల అడ్రస్సులు కూడా ఈ ఎన్నికల్లో గల్లంతు కానున్నాయన్నారు. ఎగ్జిట్ పోల్స్, ఎక్సయిట్ పోల్స్ కి ఎప్పుడూ తేడా వుంటుంది. 2 కోట్ల 32 లక్షల మంది ఓట్లు వేస్తే 26వేల మంది సాంపిల్స్ తెచ్చి తెలంగాణ మొత్తం ఇలా వుందని థ్రిల్లర్స్ పోల్స్ మాదిరిగా ప్రజలని అయోమయంలోకి నెట్టేసి రేవంత్ నేతృాఎత్వంలో కాంగ్రెస్ పార్టీ పైశాచిక ఆనందం పొందవచ్చు గాక, కానీ వాస్తవం కేసీఆర్ ప్రజల గుండెల్లో వున్నారు. తప్పని సరిగా మూడోసారి ముఖ్యమంత్రి అవుతారుఅని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ లేకితనానికి పరాకాష్టగా మారింది. ప్రజలు తీర్పుప్రకారమే ఎవరైనా అధికారంలోకి వస్తారు. కానీ ఇంకా తీర్పు రాకుండానే రేవంత్ కాంగ్రెస్ చాలా లేకిగా వ్యవహరిస్తుంది. కేసీఆర్ ప్రగతి భవన్ ఖాళీ చేస్తున్నారని, రేవంత్ ఇంటి వద్ద భద్రత పెరిగిందని, కొత్త సున్నాలు వేస్తున్నారని సోషల్ మీడియాలో చిల్లర ప్రచారం చేయిస్తున్నారు రేవంత్. కాంగ్రెస్ లేకి తనాన్ని తెలంగాణ సమాజం అర్ధం చేసుకోవాలిఅని కోరారు. నాలుగున కేసీఆర్ క్యాబినెట్ మీటింగ్ ఎలా పెడతారని సోషల్ మీడియాలో ప్రచారం చేయిస్తున్నారు రేవంత్ రెడ్డి. అసలు రేవంత్ రెడ్డికి ప్రజాస్వామ్య పద్దతులు తెలుసా ? ఫలితాలుతో నిమిత్తం లేకుండా ఏ ముఖ్యమంత్రి అయినా క్యాబినెట్ సమావేశం పెట్టాలి. దానికి సాంప్రదాయాలు వున్నాయి. పద్దతి ప్రకారమే తర్వాత కార్యక్రమాలు జరుగుతాయి. దీంతో పాటు ఈ టర్న్ జనవరి 16వరకూ వుంది. ఇంతమాత్రం సోయిలేకుండా రేవంత్ రెడ్డి చిల్లర మాటలాడుతున్నాడు. రేవంత్ రెడ్డి అంటే దద్దమ్మ. అయనికి ఏం తెలీదు. నోటికొచ్చినట్లు వాగుతారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, బట్టి విక్రమార్క లాంటి నాయకులు మంత్రులుగా చేశారు. అవుట్ అఫ్ టర్మ్ లో కాంట్రాక్టర్లకు కమీషన్ల కోసం ఆరువేల కోట్ల రూపాయిలు బిల్లులు ఇప్పించారని కాంగ్రెస్ పార్టీ ఈసీ కి లేఖ రాయడం వారి చిల్లర లేకితనానికి పరాకాష్ట. ఇది దుర్మార్గమైన తప్పుడు చిల్లర ప్రచారం. రేవంత్ రెడ్డి అంటే తుత్తర మనిషి. ఆయనకి విషయపరిజ్ఞానం లేదు. మరి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఏమైయింది. పెద్దపెద్ద పదవుల్లో పని చేశారు కదా.. ప్రోటోకాల్స్ పై అవగాహన వున్నా మీరు కూడా ఈ చిల్లర లేఖపై సంతకం చేయడం ఏమిటి ? ఇది ప్రభుత్వ అధికారులని, ఈసీని అవమానించినట్లే. ఎన్నికల నగారా మోగిన తర్వాత పాలన ఎలక్షన్ కమీషన్ కంట్రోల్ లో వుంటుంది. చీఫ్ ఎలక్షన్ కమీషన్ అద్వర్యంలో బ్యూరోక్రసీ నడుస్తుంది. ఇంతమాత్రం సోయి లేకుండా ఇలాంటి చిల్లర లేఖలు రాస్తూ మిమ్మల్ని మీరు దద్దమ్మలుగా చేసుకుంటున్నారు అని మండిపడ్డారు..కర్ణాటక, బెంగళూరులో ఏ గ్యారెంటీలు అమలు కాక ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. కానీ ఆ రాష్ట్ర నాయకుడు డీకే శివకుమార్ లాంటి నాయకులు తెలంగాణ రాష్ట్రం మీద గెద్దలా వాలడానికి రాత్రికి రాత్ర వస్తానంటున్నాడు.ఇక్కడ వున్న రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లాంటి నాయకులకు చేతకాదా ? కేసీఆర్ వాళ్ళ శాసన సభ్యులతో టచ్ లో వున్నారని అంటున్నాడు. అంటే బిఆర్ఎస్ సింగిల్ లార్జస్ట్ పార్టీగా అవతరిస్తుందని ఆయనే స్వయంగా ఒప్పుకుంటున్నాడు. పెయిడ్ ఎగ్జిట్ పోల్స్ ఇప్పించిన శివకుమార్ దానికైన కట్టుబడి వుండాలి కదా.. ప్రజలని మభ్యపెట్టే చిల్లర ప్రయత్నం ఎందుకు చేస్తునాడు? అని ప్రశ్నించారు. కర్నాటక గెద్దలు, ఏపీ నుంచి పచ్చపార్టీ గెద్దలు, ఢిల్లీగెద్దలు తెలంగాణని కమ్ముకునే ప్రయత్నం చేస్తున్నారు. భావన నియంత్రణకు గురి చేసి తప్పుదోవపట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మనందరం జాగ్రత్తగా ఉందాం. రేవు బిఆర్ఎస్ పార్టీ గెలవనుంది. కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కాబోతున్నారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్షఅని పేర్కొన్నారు.

# ఉద్యమ స్పూర్తి తెలంగాణ

## సంస్కృతిక రంగంలో పెనుమార్పులు

ఉద్యమ స్పూర్తి తెలంగాణ వచ్చాక సంస్కృాఎ తిక రంగం లో పెనుమార్పులు తీసుకు వచ్చింది.కవిత్వం పాట కథ కు పూవు వచ్చింది.కళా రంగాల్లో పేరిణి బతుకమ్మ కోలాటం కిన్నెర లకు మంచి ఆదరణ కొనసాగింది.మన సాహితీ మూర్తులు ఉద్యమ కారుల పేరిట జయంతి వేడుకలు పురస్కారాలు ఇచ్చుకున్నాము సాంస్కృాఎక సారథి తో మన కళా కారుల కు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది.రవీంద్ర భారతి నుండి సినిమా వైపు మన కళాకారులు ఎ దిగి వచ్చారు. బతుకమ్మ..మన రాష్ట్ర పండుగ గా జరుపుకున్నాయి.ప్రపంచ తెలుగు మహా సభలు జరుపు కున్నాం.తెలంగాణ భాషకు సంస్కృాఎతి కి వెలుగులు తెచ్చాం. 10ఏళ్లుగా సాగిన ఈ వికాసం..కవి సమ్మేళనం..పుస్తక ప్రచురణలు..తెలంగాణ సాహిత్య అకాడమీ ..సాధించిన విజయాలు..రానున్న కొత్త ప్రభుత్వం లో కొన సాగాలని ఆశిద్దాం../ **ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

# రాజుల కాలంలో అధికార మార్పిడికి రక్తపాతం వుండేది

రాజుల కాలం లో అధికార మార్పిడికి రక్తపాతం వుండేది.సామ్రాజ్యవాదం లోనూ యుద్ధమే గా..ప్రజాస్వామ్యం లో అధికార మార్పిడికి ఎన్నికలు..ఓటే ఆయుధం.నేతల మాటలు చేతలు..అహంకారాలు చూసిన సామాన్యుడికి కాస్తా అసహనం వుండటం సహజం.ఎవరి బతుకు వాడిది..పాలన అనివార్యం.. ఆశ..ప్రజారంజక పాలన .కావాలని సామాన్యుని కోరిక.తాంబూలాలు ఇచ్చాం తన్నుకు చావండి అని ఓట్లు వేసిన ఓటరు బతుకు పయనలో బిజీగా ఉన్నాడు..మరి గెలిచిన నేతలు

మంచి చేయాలి సుమా../ **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# నేడు మద్యం దుకాణాలు బంద్

**మొదటి పేజి తరువాయి** :ఆదివారం ఉదయం 6 గంటలనుంచి సోమవారం ఉదయం 6గంటలవరకు మద్యం దుకాణాలు,హోటళ్ళు,,రెస్టారెంట్స్,క్లబ్స్ ఇతరత్రా వాటిని తాత్కలికంగా మూసివేయించడం జరుగుతుందని నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్య పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాల కౌంటింగ్ నేపథ్యంలో జంట నగరంలో రోడ్లమీద,కౌంటింగ్ కేంద్రాలవద్ద బాణా సంచాలను కాల్చరాదని,వీటిమీదకూడ నిషేధం విధించినట్లు ఆయన చెప్పారు. నగరంలో 144 నిషేధ ఆంక్షలు అమలు ఉంటున్నందున, జంట నగరంలో ఆదివారం రోజున కౌంటింగ్ కేంద్రాలవద్దగాని, నగరంలోగాని గుంపు,గుంపులుగా తిరుగరాదని,ఐదుగురికన్న ఏక్కువ మంది తిరగరాదన,నగరంలో 144 సెక్షన్ ఆంక్షలు అమలులో ఉన్నందున,నగరవాసులు విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్య కోరారు. ఈ నిషేధ ఆంక్షలు ఆదివారం ఉదయం 6గంటలనుంచి సోమవారం ఉదయం 6గంటలవరకు అమలులో ఉన్నందున,ఏవరైనా నిషేధ ఆంక్షలను ఉల్లంఘిస్తే వారిమీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని టుందని నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్య హెచ్చరించారు.

# కౌంటింగ్‌కు అంతా సిద్ధం

**మొదటి పేజి తరువాయి** : మూడంచెల బందోబస్తు, మొదటి దశలో సివిల్ పోలీస్, రెండవ దశలో స్టేట్ ఆర్మీ పోలీస్, మూడవ దశలో కేంద్ర బలగాలు ఉంటాయని తెలిపారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, ఉదయం 9 గంటలకు ఈ.వి.ఎం ల లెక్కింపు ప్రారంభం అవుతుంది. ఉదయం 9:30 గంటలకు మొదటి రౌండ్ ఫలితాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.. మొత్తం కౌంటింగ్ పక్రీయ సాయంత్రం వరకు ముగుస్తుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఒక్కో నియోజకవర్గానికి ఒక సాధారణ పరిశీలకులను నియమించిందని, సాధారణ పరిశీలకుల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

# ఈవీఎంలలో భవితవ్యం

**మొదటి పేజి తరువాయి :**

గెలుపుపై దీమా వ్యక్తం చేస్తూ ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**నేడు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం..** విజయం పై ఆశలు పెట్టుకున్న ఆయా ప్రధాన పార్టీల అభ్యర్థుల భవితవ్యం నేడు తేలనున్నది. ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు జరుగనుండడంతో నాయకులు, కార్యకర్తలు మేమే గెలువబోతున్నామని చెప్పుకుంటున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ తరపున దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బీజేపీ నుంచి సామ రంగారెడ్డి, కాంగ్రెస్ తరపున మధు యాష్కీగౌడ్ ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేశారు. మరి గెలుపు ఏ పార్టీ అభ్యర్థి వేచి చూడాలి.

# జలమండలికి పీఆర్ఎస్ఐ నేషనల్ అవార్డు

**మొదటి పేజి తరువాయి** :గతేడాది రెండు పీఆర్ఎస్ఐ అవార్డులు గతేడాది సైతం పీఆర్ఎస్ఐ నిర్వహించిన పలు పోటీల్లో జలమండలికి రెండు అవార్డులు దక్కాయి. వివిధ కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో.. ఉత్తమ కమ్యునికేషన్ క్యాంపెయిన్, ప్రజా అవగాహన విభాగాల్లో జలమండలి మొదటి, మూడో బహుమతి గెలుచుకుంది. జలమండలి పీఆర్ఎస్ నేషనల్ అవార్డు గెలుచుకోవడం వరుసగా ఇది నాలుగోసారి కావడం విశేషం.




**ఈ ఏడాది అయిదో అవార్డు !** కాగా జలమండలి ఈ ఏడాది ఇప్పటికే 4 అవార్డులు గెలుచుకుంది. మార్చి 18 న వరల్డ్ వాటర్, మే 1 న ఉత్తమ యాజమాన్య, జులై 5 న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ), ఆగస్టు 1 న గ్లోబల్ ఇన్నోవేషన్ ఇన్ వాటర్ టెక్నాలజీ - 2023 అవార్డులు వచ్చాయి. తాజా అవార్డుతో మొత్తం జలమండలి ఈ ఏడాది 5 పురస్కారాల్ని తన ఖాతాలో వేసుకుంది. ఈ కార్యక్రమంలో ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మాజీ పీఆర్వో మధుసూదన్ పాల్గొన్నారు.

# ముషీరాబాద్‌లో గెలుపుపై ఎవరి ధీమా వారిదే!





ముషీరాబాద్,మేజర్‌న్యూస్(తంగెళ్ళపల్లి కనకాచారి)ః ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ముషీరాబాద్ నియోజక వర్గంలో బీఆర్ఎస్- ముఠాగోపాల్, కాంగ్రెస్-ఎం. అంజన్‌కుమార్ యాదవ్, బీజేపీ-పూసరాజులమధ్య 'నువ్వా? నేనా?'-అనే త్రిముఖ పోటీ జరిగింది.సిట్టింగ్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ గెలుపుపై ధీమా వ్యక్తం చే స్తున్నాడు. నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధి తనను గెలిపిస్తుందని, తెలంగాణరాష్ట్రం బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాల ఫలాలే తన గెలుపుకు పునాదిగా నిలుస్తాయని భావిస్తున్నాడు. ప్రచారంలోకూడా ముందే ఉండటం కలసి వ చ్చిందని,పార్టీ కార్యకర్తల బలం బలగమే గెలుపు ప్రస్థానాన్ని నడిపించిందని బీఆర్ఎస్ అభ్యర్థి ముఠాగోపాల్ భావిస్తున్నాడు. నూరుశాతం విజయం పైధీమా ఉంది. కాంగ్రెస్ అభ్యర్థి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ రెండుసార్లు ఎంపీగా సికింద్రాబాద్ నుండి గెలిచిన అనుభవాన్ని ఎన్నికల ప్రచారంలో ఉపయోగించాడు.అన్ని డివిజన్లలో అన్ని పార్టీల కంటే కూడా ఎక్కువ జనసమీకరణతో ప్రచారం చేసారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ అనుకూల వాతావరణం తన గెలుపుకు దోహదపడు తుందని భావిస్తున్నాడు అంజన్.నియో జకవర్గంలో సీనియర్ నేతలు అంజన్ వెంట చివరి వరకు నిలిచారు. అంజన్ వ్యక్తిత్వంపై కూడా ప్రజలకు మంచి అభిప్రాయం ఉంది. ఒకే సామా జిక వర్గం గంగపుత్ర బెస్త కు చెందిన బీఆర్ఎస్ ముఠాగోపాల్,బీజేపీ అభ్యర్థి పూసరాజులు గెలుపుపై ఎవరి ధీమా వారిదేగా ఉంది.బీజేపీకి చెక్కుచెదరని బలమైన కార్యకర్తలు ఉండటమే గాక గత జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గెలిచిన కార్పొరేటర్లు ఉన్నారు. తొలిసారి ఎన్నికల బరిలో నిల్చున్న పూసరాజు కు గెలుపు పై ఆశలు ఉన్నాయి. బీఆర్ఎస్,కాంగ్రెస్ బలంగా ఓట్లను చీల్చుకుంటే బీజేపీకి సంప్రదాయ ఓట్లుపడ్తాయని దాంతో బీజేపీ గె లుస్తుందనే భావనప్రజల మాటల్లో కన్పిస్తుది .జాతీయ నేతలు కూడా ప్రచారపర్వంలో తన వంతుగా అభ్యర్థుల గెలుపుకు దోహద పడ్డారు. చూద్దాం గెలుపు ఎవరిదో ఆదివారం గడిస్తే తేలిపోతుంది. గెలుపు ఎవరిదైనా మూడు పార్టీల అభ్యర్థులకు మంచి పేరు ఉంది. మంచి వ్యక్తిత్వంగల ప్రజానాయకలుగా పేరుంది. ఎవరు గెలిచినా విజయం ప్రజలదే అని చెప్పవచ్చు !ప్రజాస్వామ్యమే గెలిచిందని చెప్పవచ్చు!!

## టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వజీర్ ప్రకాష్ గౌడ్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ప్రచార కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ శనివారం మర్యాదవూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి వునర్ వైభవాని తీసుకువచ్చి అందరినీ ఒక తాటిపైకి చేర్చి గెలువు దిశగా అహర్నిశలు కృాఎషి చేసిన రేవంత్ రెడ్డినీ ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వజీర్ ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు స్వచ్ఛందంగా మార్పును కోరుకుంటున్నారని పలు సర్వేల ద్వారా వెలువడిన సమాచారంతో స్పష్టమైందని అన్నారు. నేటి ఫలితాలతో తెలంగాణ ప్రజలకు అరాచక పాల నుండి విముక్తి కలుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన మార్పు ఎల్బీనగర్ నియోజకవర్గంలో స్పష్టంగా కనిపిస్తుందని, కమిషన్ల కోసమే అభివృాఎద్ధి కి వుల్ స్టాప్ పొడపోతుందని ఆయన స్పష్టం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇప్పటివరకు కాలనీలు మౌలిక సదుపాయాలు లేక తీవ్ర అవస్థలకు గురవుతున్న స్థానిక ఎమ్మెల్యే కేవలం కమిషన్ల కోసమే ఫ్లైఓవర్లను నిర్మించి అభివృాఎద్ధి జరిగిందని చాటుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

## నైపుణ్యత, అత్యాధునిక చికిత్సా విధానాలను వెల్లడిస్తూ సాగిన నాప్ కాన్ 2023 వర్క్ షాప్‌కు వేదికైన ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; అలర్జీ చికిత్స అందించే వైద్యులు తమను సంప్రదించే ప్రతి రోగితో 10 నిమిషముల పాటూ మాట్లాడి పూర్తి వివరాలను సేకరించడంతో పాటూ వారి కుటుంభంలోని మూడు తరముల చరిత్రను తెలుసుకోగలిగితే 50 నుంచి 60 శాతం అలర్జీ కేసులను ఖచ్చితంగా నిర్ధారించి తగిన చికిత్స అందించడానికి వీలవుతుందని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేటలో నాప్ కాన్ 2023 వర్క్ షావుకు హాజరైన నివుణులు స్పష్టం చేశారు. నవంబర్ 30 నుంచి 4 డిసెంబర్ వరకూ హైదరాబాదులో నిర్వహించిన నాప్ కాన్ 2023 లో భాగంగా నిర్వహించిన ఈ వర్క్ షావులో నానాటికీ పెరుగుతున్న అలర్జీ కేసులకు తగిన చికిత్స అందించడంలో అలర్జీ స్పెషలిస్టులు కీలక పాత్ర పోషించాలని అందుకు తగిన రీతిలో నైవుణ్యాన్ని సంతరించుకోవాల్సి ఉంటుందని నివుణులు వివరించారు.ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ లో నిర్వహించిన ఈ వర్క్ షావు లో ముందుగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ రీజనల్ సి ఈ ఓ, కె టి దేవానంద్ మాట్లాడుతూ ఇలాంటి వర్క్ షావుల ద్వారా వైద్యులు తమ తమ అనుభవాలను ఇచ్చి వుచ్చుకోవడమే ద్వారా తమ తమ పేషెంట్లకు లాభం చేకూర్చేలా మేరుగైన చికిత్స అందించడానికి వీలవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన డా. వ్యాకరణం నాగేశ్వర్, పల్మనాలజిస్తు, అలర్జీ వైద్య నివుణులు, స్లీప్ డిజార్డర్ స్పెషలిస్టు మాట్లాడుతూ అలర్జీ వ్యాధులకు నాణ్యమైన, ఖచ్చితమైన చికిత్స అందించడానికి రోగి కి సంబంధించిన మూడు తరాల చరిత్రను తెలుసుకోవడం ఎంతో అవసరమని చెప్పారు. అనంతరం కార్యక్రమంలో డా. పి కె వేదాంతం, ప్రఖ్యాత అలర్జీ వైద్య నివుణులు మాట్లాడుతూ రోగి యొక్క అలర్జీ లక్షణాలను ఖచ్చితమైన కారణాలను గుర్తించడానికి అలర్జీ స్కిన్ ప్రిక్ టెస్టులు ఎంతగానో ఉపయోగపడుతాయని చెప్పారు.డా. సుబ్రమణ్య నటరాజన్, ముంబయి కి చెందిన వైద్య నివుణులు మాట్లాడుతూ అలర్జీ కేసులు పెరగడానికి ప్రధానంగా పెరుగుతున్న కాలుష్యం కారణమని చెప్పారు. పలు రకాల కాలుష్య ప్రభావానికి లోనై సామాన్య ప్రజలు ఎక్కువగా అలర్జీ భారిన పడుతున్నారని దీనిపై దృాఎష్టి కేంద్రీకరించాలని సూచించారు.ఈ సందర్భంగా డా. రాజ్ కుమార్, డైరెక్టర్, వల్లభబాయి పటేల్ చెస్ట్ ఇన్సిస్టిట్యూట్ వారు మాట్లాడుతూ ఇంట్రాలింఫటిక్ ఇమ్యూనోథెరపీ విధానాన్ని భారత దేశంలో అలర్జీ చికిత్సకు వినియోగించేలా చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. తద్వారా భారతీయులలో ఎక్కువగా కనిపించే అలర్జీ కారకాలను గుర్తించి నివారించవచ్చని అన్నారు.

## నగర కమీషనర్ సందీప్ శాండిల్యకు అభినందనలు తెలిపిన పోలీసు అధికారుల సంఘం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నగర పోలీస్ కమీషనర్ సందీప్ శాండిల్య, ఐపిఎస్ కు వుష్ప గుచ్ఛం అందజేసి హైదరాబాద్ సిటీ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నల్లా శంకర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ మేరకు శనివారం కమిషనర్ కార్యాలయంలో తోటి సంఘం నేతలతో కలిశారు. హైదరాబాదు నగరంలో కమిషనర్ సందీప్ శాండిల్య ఆధ్వర్యంలో ఎలక్షన్ ప్రశాంతంగా ముగియడం ఆనందంగా ఉందని తెలిపారు. కమిషనర్ సూచనలతోఎన్నికల విధులను విజయవంతంగా నిర్వర్తించిన పోలీస్ సిబ్బందికి ఈ సందర్భంగా కృాఎతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు విక్టర్, నవీన్ కుమార్, జనార్దన్ రెడ్డి, శాంతి, ,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ఏ పార్టీకి మెజారిటీ వచ్చినా బిసి ముఖ్యమంత్రిని ప్రకటించాలి

### -సివిల్ వార్‌కు సిద్ధమయ్యే యోచనలో బిసిలు -రాజ్యాంగ పరిరక్షణ వేదిక సెక్రటరీ చెన్నోజు శ్రీనివాసులు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణలో జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీకి మెజార్టీ వచ్చినా కూడా బిసి ముఖ్యమంత్రిని ప్రకటించాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సెక్రటరీ చెన్నోజు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటు చేసిన బిసి ప్రతినిధుల సమావేశంలో చెన్నోజు మాట్లాడుతూ తెలంగాణ సామాజిక ఉద్యమాలతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా బిసిలు ముందున్నారని, సమాజంలో 60 శాతంగా ఉన్న బిసిలను 75 సంవత్సరాలుగా అధికారానికి రానివ్వడం లేదన్నారు. ఈ సారి ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా బిసిని ముఖ్యమంత్రిగా ప్రకటించాలని లేని పక్షంలో సివిల్ వార్ ఉద్యమాలు వచ్చే అవకాశం లేకపోలేదని ఆయన పేర్కొన్నారు. బిసిలను ముఖ్యమంత్రి సీటు దగ్గరకు రానివ్వని దొరలు, భూ స్వాములను పల్లెల నుండి కాకుండా పట్నం నుండి తరిమే రోజులు తెలగాణ సమాజంలో వస్తాయన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ముందున్నామని మరోసారి బిసి ముఖ్యమంత్రి, మండల్ కమీషన్ సిఫారసులు 50 శాతం చట్ట సభల ప్రాతినిధ్యం కావాలని ప్రజలు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. అవకాశవాద పార్టీలు బిసిలను 75 సంవత్సరాల నుండి పాతాళానికి తొక్కేస్తున్నారని చెన్నోజు శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో వినోద్, బోయపల్లి లింగస్వామి, వలిజాల యాదయ్య, నాంపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బలమైనది ప్రజా తీర్పు..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :

ఎన్ని ప్రలోభాలు పెట్టినా..ప్రజల ముందు ఎన్ని కుప్పిగంతులు వేసినా..మనీ మనేజ్ మెంట్ చేసినా..మత్తులో ముంచినా..అది ప్రజల తీర్పు పై చూపే ప్రభావం పైపైనే.బతుకును కుదిపే మీ పాలన..సామాన్యుని మనసులో ముద్ర వేస్తుంది..అదే ఓటు ముద్ర గా మారుతుంది. చేదు ఒకరికి..తీపి ఒకరికి..ఈ తీర్పు..ఏమంటారు.

## రాజేందర్‌రెడ్డిపై దాడిని ఖండించిన తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జె.ఎ. సి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃటిఎన్‌జిఓస్ యూనియన్ మాజీ అధ్యక్షుడు జి. రాజేందర్‌రెడ్డి పై మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే అనుచరులు చేసిన పాశవిక దాడిని తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ సంయుక్త కార్యాచరణ సమితి ఖండించింది. దాడి లో పాల్గొన్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని జె.ఎ.సి చైర్మన్ కె. లక్ష్మయ్య, వైస్ చైర్మన్ ఎస్. జ్ఞానేశ్వర్‌లు డిమాండ్ చేశారు. ఏ రంగం నుండి ఎటువంటి వత్తిళ్లు వచ్చినా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా పోలీసులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి దుశ్చర్యలు జరు గకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పెన్షనర్స్ జెఎసి ప్రతినిధులు డిమాండ్ చేశారు.

